జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 22 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

## మహిమూద్ సేవలు చిరస్మరణీయం

## రంజాన్ తోఫా అందజేత

చిట్యాల మార్చి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రంజాన్ తోఫాను శనివారం మసీదులో మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్.కె ఇబ్రహీం అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద,మధ్యతరగతి ముస్లింలకు ఈ తోఫాను అందజేస్తోంది. రంజాన్ పండుగను పేదలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నారూ. ఈ తోఫా పంపిణీ కులమతాలకు అతీతంగా, మానవత్వంతో సోదరభావాన్ని పెంపొందించేలా జరుపుకోవాలని అన్నారు. నకిరేకల్ శాసనసభ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారునికి అందజేస్తాం. ఎమ్మెల్యే వేములకు శాసనసభ విప్ నియమించడం పట్ల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు.



## నల్గొండ నియోజకవర్గాన్ని
# సస్యశ్యామలం చేస్తా

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో ప్రతి ఎకరానికి సాగునీరు..మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
ద్విచక్ర వాహనం నడుపుతూ...... రైతులను ఆప్యాయంగా పలకరిస్తూ....అప్పాజీపేటలో సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి

2 లో..





## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

2 లో..

## ముస్లిం సోదర సోదరీమణులకు
# రంజాన్ శుభాకాంక్షలు
## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ మార్చి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మత కలహాలు లేకుండా సోదరభావంతో, ఐక్యతతో రంజాన్ పండుగను జరుపుకోవాలనిరాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ పట్టణంలోనిమునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులతోకలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గత 30 రోజుల పాటు ముస్లింలు కఠోర దీక్షలు, ప్రార్థనలు చేశారని, క్రమశిక్షణ,దాతృత్వం, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ పర్వదినం అని అన్నారు. అల్లా వారందరి జీవితాలలో వెలుగులు నింపాలని మంత్రి ఆకాంక్షించారు. అల్లా ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగను కుటుంబ సభ్యులందరితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. నల్గొండ పట్టణంలోగత 30 సంవత్సరాలుగా హిందు, ముస్లింలు ఎలాంటి మత కలహాలు లేకుండా పండుగలు శాంతియుతంగా జరుపుకుంటున్నారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని, ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర ...మిగతా 2లో

# మహిమూద్ సేవలు చిరస్మరణీయం

**కోదాడ టౌన్, మార్చి21 (ప్రజా జ్యోతి):**

రంజాన్ పండుగను పురస్కరించుకుని కోదాడలోని ముస్లిం స్మశాన వాటిక (కబరస్థాన్)లో స్వర్గీయ ఎం.డి. మహిమూద్ సమాధి వద్ద పలువురు నేతలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకటరత్నం బాబు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం.డి. అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో మైనార్టీల సంక్షేమం కోసం మహిమూద్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కబరస్థాన్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి. మజహర్ మరియు పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ.3,500 కోట్లను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు విద్య, ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రిజర్వేషన్ల వల్ల ముస్లింలు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి, ఏ ఎస్ పి రమేష్. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆఫీజ్ ఖాన్, తహసిల్దార్ పరుశు






రాములు, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, సుభాష్, నవీన్, అధికారులు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# నల్గొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

## బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో ప్రతి ఎకరానికి సాగునీరు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ద్విచక్ర వాహనం నడుపుతూ......రైతులను ఆప్యాయంగా పలకరిస్తూ....

## అప్పాజీపేటలో సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి

## పిల్లకాలువల నిర్మాణానికి శంకుస్థాపన





**నల్గొండ మార్చి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా నల్లగొండ నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అన్నారు. శనివారం నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో ద్విచక్ర వాహనం నడుపుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి వచ్చే సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కొండపాక గూడెం నుంచి అప్పాజీపేట వరకు నూతనంగా ఏర్పాటు చేసే పిల్ల కాలువ నిర్మాణ పనులకు అప్పాజీపేటలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణవెంలం ప్రాజెక్టు మంచి కాలువల ద్వారా నల్గొండ నియోజకవర్గంలోనిచెరువులన్నింటిని నింపి ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తన ధ్యేయమని తెలిపారు. బ్రాహ్మణవల్ల ప్రాజెక్టు నియోజకవర్గ ప్రజలకు వరం లాంటిదని, ఈ ప్రాజెక్టు నుంచి వచ్చే కాలువ నీటి ద్వారా రైతులందరిలో సంతోషం వెల్లువిరుస్తుందని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గం తనకు గుండెకాయ లాంటిదని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు తో భూగర్భజాలాలు పెరగడంతో పాటు కాలుల ద్వారా గ్రామంలో ప్రతి చెరువును నింపడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం మరింత పెరుగుతుందని అన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. అప్పాజీపేట గ్రామంలో పిల్లకాలువ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గంగుల అండాలు సైదులు, ఇరిగేషన్ ఈఈ సతీష్ చంద్ర,డిఈ పిచ్చయ్య, ఏఈ నవీన్ కుమార్, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జడ్పిటిసిలు పాశం, రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, అప్పాజీపేట మాజీ సర్పంచ్ గంగుల సైదులు, ఉప సర్పంచ్ పోలే సతీష్, రాపర్తి సతీష్, అయితగోని శేఖర్, కట్ట అంజయ్య ,కాసర్ల బిక్షపతి, గంగుల నరేందర్, నందిపాటి అశోక్, ఐతరాజు గణేష్, కాసర్ల సురేందర్ రెడ్డి, జాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల మార్చి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే ఈద్గాలలో సామూహిక నమాజ్ నిర్వహించి ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పుకొని రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి. అనంతరం పలువురు మాట్లాడుతూ రంజాన్ క్రమశిక్షణ, సోదరభావం, ఐక్యత త్యాగనిరతిని బోధిస్తుంది. ప్రేమ, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. మైనార్టీ సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, గుండెబోయిన సైదులు, పందిరి రమేష్, ఎద్దులపురి కృష్ణ, ఎస్.కె ఇబ్రహీం, చేపూరి యాదయ్య, కౌన్సిలర్లు కోనేటి ఎల్లయ్య, జేర్రిపోతుల సత్యనారాయణ, నాయకులు దాసరి నరసింహ, సిలువేరు శేఖర్, దేశపాక రాజేష్, దామునూరీ అశోక్, బూరుగు కృష్ణయ్య, కొసనం అశోక్, ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### జనగాం లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి

### ఈద్గా అభివృద్ధికి లక్ష సహాయం ప్రకటించిన కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 21, (ప్రజాజ్యోతి) : రంజాన్ పండగ మతసామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలోని శనివారం ఈద్గా వద్ద చలమల కృష్ణారెడ్డి ముస్లింలతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 40 రోజులు ఉపవాస దీక్షలు చేసి ఎంతో నిష్ట తో పవిత్రంగా ఉంటూ రంజాన్ పండుగను చేసుకోవడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈద్గా అభివృద్ధి కోసం సహకారం చేయాలని కోరగా లక్ష రూపాయలు ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తురక కాషా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడే సాబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల యాదయ్య, మల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్, కాంగ్రెస్ నాయకులు చెక్కా నరసింహ, బైకని నరేందర్, బిట్టు సత్యం, కైసర్, కుర్ర రాములు, నేరడి నరసింహ, అందే నరేష్, చిలువేరు జున్ను, రామోజీ హరి, నాతి లక్ష్మణ్, అంతటి స్వామి, మీనుగు గోపాల్, దుర్గం ముత్యాలు, ఏపూరి శివయ్య, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ రజిని శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని వారు ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కొనియాడారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, వైస్ చైర్మన్ రజిని శ్రీనివాస్ గౌడ్ సంఘ అభివృద్ధికి విశేష కృషి చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తండ వెంకటేశం, కార్యదర్శి మక్తాల పోశయ్య, కోశాధికారి మక్తాల వెంకటేశం, మాజీ అధ్యక్షులు యాదయ్య గౌడ్, చెరుకు బిక్షపతి గౌడ్, చెరుకు అంజయ్య, బండి యాదగిరి, యువజన సంఘం అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్, తంతరపల్లి శ్రీనివాస్, గునిగంటి రమేష్ గౌడ్, గునిగంటి వెంకటేష్ గౌడ్, వేముల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (ప్రజాజ్యోతి):**

పట్టణ కేంద్రంలో శనివారం ఈద్–ఉల్–ఫితర్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు నిర్వహించారు. మసీదులో ఇమామ్ ఖాసీఫ్ ప్రార్థనలు నిర్వహించి, సమాజానికి శాంతి, సౌభ్రాతృత్వం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహమ్మద్ షరీఫ్, సయ్యద్ సాధక్, మహమ్మద్ అరీ పుల్లా, మహమ్మద్ జహంగీర్, సయ్యద్ అజ్జు, సయ్యద్ ఏజాస్, సయ్యద్ అబ్బాస్, అన్వర్, అబ్దుల్ రహీం, నదీమ్, జమీల్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ రజక సహకార సంఘం నూతన అధ్యక్షునీగా బాల మల్లేష్

**ఆలేరు మార్చి 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బాబూజీ రజక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నుకోగా అధ్యక్షులుగా మామిడాల బాల మల్లేష్, ఉపాధ్యక్షులుగా అంజయ్య, భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల బాబు, కార్యదర్శిగా మామిడాల భానుచందర్, కోశాధికారిగా సాగర్, సహాయ కార్యదర్శి భాస్కర్, లను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల సోమరాజు, బాలరాజు, రాజయ్య, శంకర్ ,సాయిలు, శంకర్ ,అంజయ్య, భానుచందర్ ,నాగరాజు, మల్లేష్ ,యాదగిరి, అంజయ్య ,బాలయ్య, భాస్కర్ ,గణేష్ ,భాస్కర్ ,నరసింహులు, సోమయ్య, అంజయ్య, బిక్షపతి, పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**నార్కట్ పల్లి, మార్చి 21, (ప్రజా జ్యోతి):**

మండల వ్యాప్తంగా ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్ - ఉల్–ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను శనివారం ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లింలందరూ స్థానిక ఈద్గాలో ఉదయమే సామూహిక ప్రార్థనలు చేశారు, నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలు నేడు పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్యమాట్లాడుతూ... క్రమశిక్షణ, దైవచింతన, దానగుణంతోపాటు ఇతరుల పట్ల ప్రేమ దయ జాలి చూపించే దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క బోధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు.కులమత బేధాలు లేకుండా అందరం ఐక్యంగా ఉంటూ సోదర భావంతో ముందుకెళ్లాలని కోరారు, ఈ సందర్భంగా లోక కళ్యాణం కోసం శాంతి సౌభాగ్యాల కోసం ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు, ఖురాన్ పఠనం గావించి నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఐత రాజు యాదయ్య, ప్రజ్ఞ పురం సత్తి, పుల్లెంల అచ్చాలు గౌడ్, వేముల నరసింహ, పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, సమ్మక్క పాల్గొన్నారు.

# హాలియాలో ఘనంగా ఈద్ ముబారక్

**– ప్రార్థనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా,మార్చి21(ప్రజా జ్యోతి)**

నెల రోజుల పవిత్ర ఉపవాస దీక్షల అనంతరం నెలవంక దర్శనంతో హాలియాలో ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్) వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు.ముస్లిం సోదరులు ఉదయం నుంచే కొత్త దుస్తులు ధరించి అల్లాహ్ నామ స్మరణతో ఈద్గాలకు చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది.హాలియా పట్టణములోని ఈద్గా వద్ద వేలాది మంది ముస్లింలు సామూహిక నమాజ్ ఆచరించారు.మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఈద్గాలో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో





నిర్వహించారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యులరిజానికి పెద్దపీట వేస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందిస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మైనార్టీ సోదరులు మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి కౌన్సిలర్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.రంజాన్ వేడుకల నేపద్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ భద్రత ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,కౌన్సిలర్లు నకిరేకంటి సైదులు,చేరుపల్లి ముత్యాలు,చిట్టిప్రోలు కరుణాసాగర్,బొంగరాల యేసు రాజు,పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్,మైనారిటీ సోదరులు షేక్ అన్వరుద్దీన్,మహమ్మద్ బాబుద్దీన్,షేక్ షర్ఫుద్దీన్,షేక్ నసీరుద్దీన్,షేక్ ముక్తార్,షేక్ షకీల్,షేక్ అజీమ్,షేక్ ఖదీర్,షేక్ రషీద్,గౌస్,గడ్డం రమణయ్య మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**కోదాడ టౌన్, మార్చి21 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 19 వ వార్డులో కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం పాలకమండలి నూతన కమిటీని శనివారం ఆలయ ప్రాంగణంలో స్థానిక కౌన్సిలర్ కోటిరెడ్డి వార్డు పెద్దలు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా





ముండ్రా రామారావు, ప్రధాన కార్యదర్శిగా డి హాజీ నాయక్, ఉపాధ్యక్షులుగా విద్యాసాగర్,సహాయ కార్యదర్శిగా బియ్యాల రవికుమార్, బాడిశ రామారావు,ట్రెజరర్ గా అర్వపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులుగా పబ్బిశెట్టి రమేష్, గుండపునేని వేణుగోపాలరావు, మారెళ్ళ వెంకటరెడ్డి, రిటైర్డ్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, వాకా సుదర్శన్ రెడ్డి, తిగుళ్ల నాగేశ్వరరావు, కొనకంచి నాగేశ్వరరావు, లచ్చిరాం నాయక్, బ్రహ్మారెడ్డి గౌరవ సలహాదారులుగా ముత్తినేని సైదేశ్వరరావు, డిసీ వెంకట్ రెడ్డి, దేగ కొండయ్య, న్యాయ సలహాదారులుగా తూమాటి సీతారామరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

# రాబోయే రోజుల్లో బాబా ఎడ్యుకేషనల్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీల ఆధ్వర్యంలో ముమ్మరంగా సేవా కార్యక్రమాలు







**కోదాడ టౌన్, మార్చి21 (ప్రజా జ్యోతి):**

రంజాన్ నెల మొత్తం వందలాది పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశాం.... పేదల ఆకలి తీర్చడమే మా సంస్థల లక్ష్యం..... రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.. విద్య ఆరోగ్యం కనీస సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.... చైర్మన్ మౌలానా అహ్మద్ నద్వి..... పేద ప్రజల ఆకలి తీర్చడమే బాబా ఎడ్యుకేషనల్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీల ఏకైక లక్ష్యమని చైర్మన్ మౌలానా అహ్మద్ నద్వి అన్నారు. శనివారం రంజాన్ ప్రార్థన అనంతరం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంజాన్ నెల మొత్తం పలు ప్రాంతాల్లో వందలాది మంది పేదలకు బియ్యం తో పాటు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు పలువురు పేదలకు నూతన వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు ముఖ్యంగా కోదాడ పట్నంలో మటన్ మార్కెట్ వీధిలో 200 మంది పేదలకు కౌసర్ మసీదులో ఏరియా లో పేదలకు కృష్ణప్రియ థియేటర్ ఏరియాలో 50 మంది పేదలకు లక్ష్మీపురంలో 150 మంది పేదలకు రఘునాధపాలెం లో 150 మంది పేదలకు అశోక్ నగర్ లో 50 మంది పేదలకు చిలుకూరులో 150 మంది పేదలకు, హైదరాబాదులో 500 మంది పేదలకు ఇలా పలుచోట్ల వందలాది మంది పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశామన్నారు. నిత్యావసరాల తో పాటు విద్య వైద్యం కనీస సదుపాయాలు మంచినీరు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిషత్తు లో పేదలకు ఇళ్లు, ఉపాధి కొరకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అల్లా దయతో ముందుకు సాగుతమన్నారు.



# 30న ఇందిరా పార్క్ వద్ద దీక్షకు తరలిరావాలి

### కోదాడలో ఎమ్మార్పీఎస్ కరపత్రాల ఆవిష్కరణ

### మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**కోదాడ టౌన్, మార్చి21 (ప్రజా జ్యోతి):**

మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం కోదాడలో దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షుడు చింతా బాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాణాల అబ్రహం, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కలకొండ ఆదినారాయణ, గంధం యాదగిరి, కందుకూరి నాగేశ్వరరావు,బొల్లెపోగు స్వామి, బల్గురి హుస్సేన్, పిడమర్తి బాబురావు,కాశీ, ప్రసాదు, ఉప్పల వినోద్, రాజేష్,యువసేన నాయకులు చింతా వినయ్ పాల్గొన్నారు.

# భాగ్యనగర్ ఖాదీ సమితి చేనేత మగ్గాలకు పునః ప్రారంభం

**నాంపల్లి, మార్చి,21(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న భాగ్యనగర్ ఖాదీ సమితి భవనంలో చేనేత మగ్గాల కొరకు శనివారం పునః ప్రారంభించారు. 1996 లో అప్పటి నాంపల్లి పట్టణ సర్పంచ్ కోట నర్సింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమితిలో పత్తి పనులు ముమ్మరంగా జరిగేవి. గత కొన్నాళ్లుగా భాగ్యనగర్ సమితి మూతపడడంతో, మళ్ళీ పద్మశాలీలు చేనేత మగ్గాలు కొరకు జియో టాక్ ఉన్న పద్మశాలీలు ముందుకు వచ్చి అట్టి బిల్డింగ్ కు మరమ్మతులు చేసి సిద్ధం చేశారు. ఈ



కార్యక్రమంలో పద్మశాలి పెద్దలు, గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి గుర్రం శ్రీరాములు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట రఘునందన్, పిల్లలమర్రి రంగయ్య, గుర్రం భరతయ్య, వెంకటేశ్వర్లు, గణేష్, సంగెం గణేష్, లక్ష్మణ్, రుద్ర వెంకటేశ్వర్లు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట స్ఫూర్తి ఎప్పటికీ వృధా కాదు




**ఆలేరు మార్చి 21 ప్రజా జ్యోతి**

కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున యుద్ధోన్మధ చర్యలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజ్గురు సుగుదేవుల 95వ వర్ధంతి సభను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్దేశ్వర్ శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ రైతాంగం కార్మిక వర్గం పేదలు కష్టజీవుల బిడ్డలైన యువత సమాజంలో ఆదర్శంగా స్ఫూర్తి దాయకంగా ఉండడం కోసం భగత్ సింగ్ లాంటి భారత మత వీరపుత్రుడా సహజ వీరత్వాన్ని ఉనికి పుచ్చుకొని బిజెపి మతతత్వ మనువాద శక్తులు సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రభావంతమైన ప్రగతిల భావాలతో ప్రజలను మేల్కొల్పాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటేష్, సిద్ధులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి నిధుల్లేవని నిరసన

మునగాల, మార్చి 21 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ నేతృత్వంలో వికలాంగులు బట్టలు చింపుకొని, బలుసు ఆకులు తింటూ బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గిద్దె రాజేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి ఎలాంటి



కేటాయింపులు లేకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'అభయహస్తం' మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. ప్రత్యేకంగా వికలాంగులకు నెలకు రూ. 6,000 పెన్షన్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ, వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక శాఖ ఏర్పాటు వంటి హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మున్న మధు యాదవ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# జనగాంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ 21వ శాఖ ప్రారంభం

## స్థానికుల కోసం సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు

## – బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

**భూదాన్ పోచంపల్లి, 21 మార్చి (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి అర్బన్ బ్యాంక్ తన 21వ కొత్త శాఖను జనగాంలో ప్రారంభించడం ప్రత్యేకమైన ఘట్టంగా నిలిచింది. ఈ కొత్త శాఖ ప్రారంభోత్సవానికి జనగాం మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి ముఖ్య అతిథిగా హాజరై, శాఖను అధికారికంగా ప్రారంభించారు. శాఖ ప్రారంభ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ, ఈ కొత్త శాఖ స్థానికులకు ఆధునిక, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలను అందించడంలో కీలకంగా ఉంటుంది. మనకు కస్టమర్ల నమ్మకమే ప్రధాన లక్ష్యం. స్మార్ట్ బ్యాంకింగ్, లోన్ సేవలు, పొదుపు ఖాతాలు మరియు డిజిటల్ లావాదేవీలు ఈ శాఖలో అందుబాటులో ఉంటాయి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్, డైరెక్టర్లు ఏలెహరిశంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, మక్తల నరసింహ, గుండు కావ్య, కర్నాటి భార్గవి, అలాగే సీనియర్ మేనేజర్లు రాచకొండ మధుసూదన్,





చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై దాడులు అప్రజాస్వామికం -- యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలి

## ఆఖిలపక్ష నాయకుల డిమాండ్

**మునగాల, మార్చి 21 (ప్రజా జ్యోతి):**

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.వక్తలు మాట్లాడుతూ, ఇరాన్‌పై జరుగుతున్న దాడులు కేవలం సైనిక స్థావరాలపైనే కాకుండా పౌర నిర్మాణాలపైనా ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఇది అప్రజాస్వామిక చర్యగా, మానవీయ సంక్షోభానికి దారితీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అనుమతి లేకుండా ఇలాంటి దాడులు జరగడం



అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు. దాడుల కారణంగా వందలాది మంది మరణించగా, మౌలిక వసతులు ధ్వంసమయ్యాయి. ప్రజల్లో తీవ్ర భయం, ఆందోళన నెలకొంది. చర్చలు కొనసాగుతున్న సమయంలోనే దాడులకు పాల్పడటం విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని, ఇది ఏకపక్ష, అప్రజాస్వామిక చర్యగా వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యాప్తి పేరుతో జరిగే ఇలాంటి చర్యలు వాస్తవానికి ప్రజాస్వామ్య ఉద్యమాలను ప్రమాదంలో పడేస్తాయని కూడా అభిప్రాయపడ్డారు. ఈ దాడులు కొనసాగితే మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగి, అంతర్జాతీయ శాంతికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు ఏకమై వెంటనే యుద్ధాన్ని నిలిపివేయాలని ఆఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి రాములు, పందిరి నాగిరెడ్డి, రాయిపూడి చిన్ని, కాసర్ల వెంకట్, కాసర్ల కోటేశ్వరరావు, ఆర్వపల్లి శంకర్, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, సుంకర అజయ్ కుమార్, ఉప్పుల యుగేందర్ రెడ్డి, స్టాలిన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, బచ్చు అశోక్, రామకృష్ణారెడ్డి, చందా చంద్రయ్య, సోమపంగు జానయ్య, వినోద్, నందిగామ సైదులు, గడ్డం వినోద్,నెమ్మది మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**మునగాల, మార్చి 21 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక నమాజ్ కార్యక్రమాలు నిర్వహించగా, మసీదులు భక్తులతో కళకళలాడాయి. ఉదయం నుంచే ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశం, రాష్ట్రం శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు, యువకులు పరస్పరం ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు



తెలియజేశారు. రంజాన్ పండుగ సందర్భంగా కులమత భేదాలకు అతీతంగా ఇతర మతాల ప్రజలు కూడా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. గ్రామాల్లో సౌహార్ద వాతావరణం నెలకొని, సామరస్యానికి ఈ పండుగ ప్రతీకగా నిలిచింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా నమాజ్ కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసిన చిట్యాల మండల సర్పంచుల ఫోరం



చిట్యాల మార్చి 21(ప్రజా జ్యోతి ప్రతినిధి): నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాసనసభ ప్రభుత్వ విప్ గా నియమితులైన సందర్భంగా చిట్యాల మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి గ్రామ పంచాయతీల అభివృద్ధిపై చర్చించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే వేములకు శాసనసభ విప్ పదవి రావడం నియోజకవర్గానికి శుభసూచకం అన్ని రంగాలలో నియోజకవర్గము అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరడ, చిన్నకాపర్తి, సుంకనపల్లి బొంగోనీచెరువు, వనిపాకల, ఎలికట్టే, ఉరుమడ్ల, వట్టిమర్తి, తాళ్ల వెల్లంల గ్రామాల సర్పంచులు మిర్యాల వెంకటేష్, ఆవుల సుందర్ యాదవ్, ఆవుల సునీత యాదయ్య, కట్ట ఆశయ,కొన్రెడ్డి మహిపాల్ రెడ్డి, జోగు సురేష్, సాగర్ల యాదమ్మ యాదయ్య, సాగర్ల భాను శ్రీ భిక్షమయ్య, మేడి శ్రీలత శ్రీను, జోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా భావన మర్చిపోయిన యువజన సంఘాలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 21 (ప్రజాజ్యోతి):**

సమాజంలో యువతలో సేవా భావన, సామాజిక సేవకు ప్రేరేపించే బాధ్యతలు నిర్వహించాల్సిన అనేక యువజన సంఘాలు తమ అసలు పాత్రను వెనుకదెట్టుకుని ప్రధానంగా జెండా వందనాలను మాత్రమే చేపడుతున్నట్టు మేధావులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం, ముఖ్యంగా స్వాతంత్ర్య దినాలు, గణతంత్ర దినోత్సవాలు వంటి సందర్భాల్లో యువజన సంఘాలు ప్రధానంగా జెండా వేయడం, పతాకాల పర్వాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలలోనే నిమగ్నమయ్యారు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఆ కార్యక్రమాలు వేడుకగా పెద్దగా జరుగుతూనే ఉన్నప్పటికీ, సామాజిక సేవ, పేదలకు సహాయం, పర్యావరణ పరిరక్షణ, విద్యా మరియు శిక్షణా కార్యక్రమాలు వంటి బాధ్యతాత్మక కార్యక్రమాలు తదితర సేవలు పక్కనపెడుతున్నట్లు విమర్శలు బయటకు వస్తున్నాయి. విమర్శకులు చెబుతున్నది ఏమిటంటే, కేవలం జెండాప్రాతిష్ఠ, జెండా వందనం వంటి వేడుకలకే అధిక శ్రద్ధ ఇవ్వడం వల్ల యువజన సంఘాల అసలు పాత్ర హేతుబద్ధమవుతోంది. "జాతీయ చిహ్నాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమే తప్ప, సమాజంలోని పేద, అవసరమున్న వర్గాల పట్ల సేవా దృష్టి పెంచడం, పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి వంటి బాధ్యతలను కూడా సముచితంగా నిర్వహించాలి. గతంలో జెండా వేయడం వంటి సంస్కృతిక కార్యక్రమాలకే ఎక్కువ శ్రద్ధ ఇచ్చే సంఘాలపై ప్రజలు "సేవా కార్యక్రమాలు కూడా సమానంగా నిర్వహించాలి" అని డిమాండ్ పెడుతున్నారు.

# సమాజంలో సఖ్యత..ఐక్యత మరింత బలపడాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 21(ప్రజాజ్యోతి):**

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది పాల్గొన్నారు.ముస్లిం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మనకు సహనం, దానం, సోదరభావం వంటి గొప్ప విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు.తెలంగాణలో ఏ మున్సిపాలిటీలో లేని విధంగా సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో 6







కౌన్సిలర్ సీట్లను మైనార్టీలకు ఇవ్వడం జరిగిందని అన్నారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలని ప్రార్థిస్తూ, ఈ పర్వదినం అందరికీ మంచి ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో దూడ మృతి



**తుంగతుర్తి, మార్చి 21,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం వీధి కుక్కల దాడిలో పాడిదూడే మృతి చెందింది గ్రామానికి చెందిన పాలకుర్తి సోమయ్య పాడి రైతు మధ్యాహ్నం గేదెలు మేపడానికి పొలం వద్దకు వెళ్లగా మధ్యాహ్న సమయంలో వీధి కుక్కల దాడిలో మూడు నెలల పాడి దూడపై కుక్కలు దాడి చేసి గొంతు కొరికి చంపడం జరిగింది. దూడ మృతితో కన్నీరు పెట్టుకున్న పాడి రైతు అధికారులు స్పందించి తగు న్యాయం చేయగలరని వేడుకుంటున్నాడు.

## భక్తిశ్రద్ధలతో ముస్లింల సామూహిక ప్రార్థనలు

పెన్ పహాడ్ మండలం మార్చి21(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శనివారం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలకు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. హాఫీస్ సాబ్ షహదాత్ హుస్సేన్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు జరిగాయి,ఈ సందర్భంగా ఆయన ఖురాన్ పఠించి భక్తి భావాన్ని చాటారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు 'అలై-బలై' (ఆలింగనం) చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందంగా గడిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కస్తాల గోపి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మజీద్ కమిటీ సభ్యులు భక్తుల కోసం అన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.



# దోసపహాడ్ లో రంజాన్ వేడుకలు



**పెన్ పహాడ్ మండలం మార్చి 21(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో రంజాన్ పండుగ వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బిఆర్ఎస్ పార్టీ పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ పాల్గొన్నారు. ముస్లిం పెద్దలతో కలిసి ఆయన ప్రార్థనలు నిర్వహించి, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా దొంగరి యుగంధర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ముగింపు వేళ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భారతదేశం ఏర్పడిన నాటి నుండి భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని, ఇక్కడ అన్ని కులాలు,అన్ని మతాల వారికి సమాన గౌరవం, స్థానం ఉంటుందని పేర్కొన్నారు. "హిందూ-ముస్లిం భాయి భాయి" అనే గొప్ప స్ఫూర్తిని ఈ వేదిక ద్వారా చాటిచెబుతూ, ముస్లిం సోదరుల ందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో స్థానిక ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు మరియు గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# దేవలమ్మ నాగారంలో మిన్నంటిన 'ఈద్' సంబరాలు

## - ముస్లింలకు స్వీట్లు పంచిన ప్రజా ప్రతినిధులు, నాయకులు

**చౌటుప్పల్, మార్చి 21 (ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా స్థానిక మసీదుల్లో పండుగ వాతావరణం



నెలకొంది. మత గురువుల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక నమాజులు నిర్వహించి, లోక కల్యాణం కోసం అల్లాహ్‌ను ప్రార్థించారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు పాక రాము,నాయకులు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి, కొండ విజయకుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు స్వీట్లు పంచి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా జరుపుకునే ఇలాంటి పండుగలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని అన్నారు. గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, యువకులు భారీగా పాల్గొన్నారు.



# ముస్లింలకు అత్యంత ప్రీతికరమైన పండుగ రంజాన్

## చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.

**నడిగూడెం, మార్చి 21, ప్రజా జ్యోతి:**

ముస్లింలకు అత్యంత ప్రీతికరమైన పండుగ రంజాన్ పండుగని కోదాడ ఎస్ఐ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరు తిరుపతమ్మ సుధీర్, నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ పర్వదినం పురస్కరించుకొని నడిగూడెం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు కలుసుకొని శుభాకాంక్షలు





తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు రంజాన్ మాసం ప్రారంభం నుండి 30 రోజులపాటు ఎంతో పవిత్రంగా ఉపవాస ప్రార్థనలు చేయటం గొప్ప విషయమన్నారు. కుల మతాలకతీతంగా రంజాన్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు.ముస్లింల సమస్యలు తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో ముస్లింల అభివృద్ధి కొరకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న లింగయ్య, దున్న మనీషా ప్రదీప్, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు చిన్న శ్రీను, కాసాని వెంకన్న, పల్లపు శ్రీనివాస్, ఆదిమల్ల సురేష్, ములుగురి గోపి, గుండు విజయరామరావు కత్తి విజయ్, శ్రీరాముల శ్రీనివాస్, రేపకుల సందీప్, ముస్లిం మైనార్టీ నాయకులు, షేక్ జానీ మియా, ఎండి అఫ్జల్, గులాం మహమ్మద్ జానీ, యూసఫ్, ఇస్మాయిల్ లతీఫ్ బాబు, ఖలీల్ అహ్మద్, మహమూద్, షేంషేర్ బేగ్, షాకీర్ అలీ బేగ్, జలీల్, అల్తాఫ్, మేరాజుద్దన్, ముజ్బూర్ రెహమాన్, రహీం, మీర్జా షకీల్ బేగ్, మౌలానా, హైమద్, ఇంతియాజ్, సాజిద్ జానీ, జలాలుద్దీన్,జానీ, దస్తగిరి, ముస్లింలు పాల్గొన్నారు.

# అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులపై ఉండాలి .. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట,మార్చి 21 (ప్రజా జ్యోతి)**

అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరిపై ఉండి అందరూ ఆరోగ్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నాడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే చాంద్ గారి నివాసం వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు



పోషబోయిన మల్లేశం,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు,పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్,మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, ఎండి ఆమీర్,కన్నెబోయిన బలరాం పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బత్తుల వెంకన్న, కూనూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి నరసింహ, బాలగోని నరసింహ,ఆవుల నరేందర్, ఎండి అజాజ్ ఖాన్,మంటి లింగస్వామి, ఆవుల శ్రీధర్, ఎండి మోసబ్ బాసాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

చింతలపాలెం మార్చి 21 (ప్రజా జ్యోతి) :మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. రంజాన్ ను పురస్కరించుకొని చింతలపాలెం మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పరస్పరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి, సీపీఎం నాయకులు జంగాల పుల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మక్బుల్ పాషా, షేక్ మైబల్లి, షేక్ గులాం హుస్సేన్, షేక్ అబ్దుల్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో నల్గొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా







### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్విచక్ర వాహనం నడుపుతూ గ్రామంలో సాగునీటి కాలువలను పరిశీలించిన మంత్రి

**నల్గొండ రూరల్ మార్చి 21 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈరోజు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి వచ్చే సాగునీటి కాలువలను పరిశీలించారు.మంత్రి స్వయంగా ద్విచక్ర వాహనం నడుపుతూ సాగునీటి కాలువలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కొండపాక గూడెం నుంచి అప్పాజీపేట వరకు నూతనంగా ఏర్పాటు చేసే పిల్ల కాలువ పనులకు మంత్రి అప్పాజీపేటలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణవెంలంలో ప్రాజెక్టు కాలువల ద్వారా నల్గొండ నియోజకవర్గంలోని ప్రతి చెరువును నింపి ప్రతి ఎకరానికి నీరు అందించడమే తన ధ్యేయమని తెలిపారు. అలాగే పిల్లకాలువ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

# వావిళ్ళపల్లి లో మామిడి తోట దగ్ధం

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 21, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం వాబిళ్ళపల్లి గ్రామంలో రైతు శ్రీరాముల మైసయ్య కు చెందిన మామిడి తోట దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు మామిడి తోట కు నిప్పు పెట్టినట్లుగా, దీనివల్ల తాను తీవ్రంగా నష్టపోయినట్లుగా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కాయలు కాస్తున్న మామిడి తోట దగ్ధమవడంతో తన కుటుంబానికి తీరని నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.





# వార్డు సభ్యులకు సమాచారం లేకుండానే సంత వేలంపాట నిర్ణయం

## సర్పంచ్ ఏకపక్ష తీరు పై మండిపడ్డ వార్డు సభ్యులు

**కొండమల్లేపల్లి, మార్చి 21 (ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరిగే సంత వేలంపాట నిర్ణయం వివాదాస్పదంగా మారింది. సంత వేలంపాట విషయంలో సర్పంచ్ యుగంధర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపిస్తూ 11 మంది వార్డు సభ్యులు ప్రెస్ వేదికగా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీకి ప్రధాన ఆదాయ వనరైన సంత వేలంపాటపై సరైన స్పష్టత లేకుండా, వార్డు సభ్యులను సంప్రదించకుండా హడావుడిగా నిర్ణయం తీసుకోవడం అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్ గడువు ముగిసినా, బకాయిల వివరాలు వెల్లడించకుండా మళ్లీ అదే కాంట్రాక్టర్‌కు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.సంత వేలంపాటను ఈ నెల 25న నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నప్పటికీ, ముందున్న సెలవు దినాల కారణంగా పాల్గొనేవారి సంఖ్య తగ్గే అవకాశం ఉందని వార్డు సభ్యులు అభిప్రాయపడ్డారు. రూ.10 లక్షల డిపాజిట్ నిబంధన విధించడం కూడా సందేహాలకు దారితీస్తోందన్నారు.ప్రజలు మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారు. వారికి జవాబుదారులమేమే. అవినీతికి తావు లేకుండా సంత వేలంపాట పారదర్శకంగా జరగాలి అని వారు స్పష్టం చేశారు.సర్పంచ్‌ను సంప్రదించగా "మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి" అన్న సమాధానం ఇచ్చారని, ఇది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.ఇప్పటికైనా సర్పంచ్ స్పందించి సంత వేలంపాటను వాయిదా వేసి, వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి పారదర్శక నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు బూడిద మంజుల మల్లేష్ యాదవ్, ఎలిమినేటి సాయి, బొడిగ శంకర్, నజీర్ మౌలానా, గంట మల్లేష్, వస్కుల బక్కలయ్య, బత్తుల మమత, విజయ్, ఊరే నరేష్, బిజిలి లింగం, పర్వతం కొండలు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా రంజాన్ వేడుకలు

నాంపల్లి,మార్చి,21(ప్రజా జ్యోతి):రంజాన్ వేడుకలు పురస్కరించుకొని శనివారం నాంపల్లి మండల కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పాటించిన ఉపవాస దీక్షల అనంతరం ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ఒకటిగా చేరి సామూహిక ప్రత్యేక నమాజులు నిర్వహించి,



ప్రార్థన చేశారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు త్వరగా ముగిసి శాంతి, స్నేహభావం, సమానత్వం నెలకొల్పాలని ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా తెలిపారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు దస్తగిరి ,ఖైరత్ జాన్, చాంద్ పాషా, టిప్పు సుల్తాన్, హమీద్, జానీ, సోహెల్ , తదితరులు పాల్గొన్నారు.

# దళితుల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**పెన్ పహాడ్ మండలం మార్చి 21(ప్రజా జ్యోతి):**

ఎస్సీ వర్గీకరణ సాధన,మాదిగ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మార్చి 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన 'మహా నిరాహార దీక్ష' పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాలు మేరకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపూరి ఉపేందర్ మాట్లాడుతూమాదిగ బిడ్డల ఆత్మగౌరవం, ఆర్థిక విముక్తి కోసం ఈ దీక్షను చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ?12 లక్షల ఆర్థిక సాయం, ఎస్సీ కార్పొరేషన్‌కు ?15,000 కోట్ల నిధుల కేటాయింపు, 25% ఉచిత విద్య,భూ హక్కుల కల్పన వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం ఆగదని,ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ఈ దీక్షను విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కత్తి రవీందర్, చింత సైదులు, బులికొండ శ్రీను, చిన్నపంగి నాగరాజు, మచ్చ నాగరాజు, గద్దల నవీన్ పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లింల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి..మంత్రి కోమటిరెడ్డి





## డిప్యూటీ మేయర్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న మంత్రి

**నల్లగొండ టౌన్ మార్చి 21 (ప్రజా జ్యోతి)**



ముస్లింల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా శనివారం మునుగోడు రోడ్ లోని ఈద్గా వద్ద ముస్లింల సామూహిక ప్రార్థనల నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ ఆమేర్ నివాసంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంజాన్ విందుకు హాజరై ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ మండలం లోని శ్రీనివాస్ నగర్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో బైక్ ని లారీ ఢీ కొట్టగా ఒకరు మృతి చెందగా,మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.

మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా అన్నారం గ్రామానికి చెందిన శ్రీరాముల రాములు (60) మరో వ్యక్తితో కలిసి త్రిపురారంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి జడ్చర్ల - కోదాడ హైవే పై వస్తుండగా శ్రీనివాస్ నగర్ వద్ద వీరి బైక్ ని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన మరో వ్యక్తిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# ప్రజాసేవకై 24 గంటలు అందుబాటులో ఉంటా..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు

## పవిత్ర మనసుతో మిర్యాలగూడ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):**





ప్రజాసేవకు, మిర్యాలగూడ అభివృద్ధి కోసం 24 గంటలు అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్). ఈదుల్ ఫిత్రు పర్వదినం సందర్భంగా శనివారం మిర్యాలగూడ లో రంజాన్ వేడుకలను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా బంగారుగడ్డ, అవంతిపురం ఈద్గా గాహ్ లలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ తో కల్సి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆప్యాయంగా ఆ లింగనం చేసుకుని అలాయ్ బలాయ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ సామరస్య పూర్వకమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవటం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు.30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలతో పవిత్రమైన మనసుతో భగవంతుని ఆరాధించిన ముస్లింలు అంతే పవిత్రమైన మనసుతో మిర్యాలగూడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ముస్లింల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని, వాటితో పాటు తాను ఎల్లప్పుడూ ప్రజాసేవ కోసం 24 గంటలు అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు. తమ మత సాంప్రదాయాలను గౌరవిస్తూ ఎమ్మెల్యే తమతో పాటు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొనటం పట్ల ముస్లిం మత పెద్దలు, ముస్లిం లు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.




ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి,నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, కౌన్సిలర్లు జావీద్, సలీమ్, ఎండి మోయిజ్, షేక్ అబ్దుల్లా, ఎండి ఫారూఖ్, అయూబ్, ఎండి జానీ, మెహబూబ్ అలీ, ఆలగడప గిరిధర్, బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**నూతనకల్.. మార్చి 21 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగుళ్ల వెంకన్న అన్నారు శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ముఖ్యమైన హామీలలో చాలా వరకు అమలు కాలేదని అన్నారు. రైతులకు పూర్తి రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సహాయం వంటి వాగ్దానాలు ఇప్పటికీ అమలు కాలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని, కేవలం మాటలకే పరిమితమైందని వెంకన్న విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రైతుబంధు పథకంతో రైతులను పూర్తిగా మోసం చేశారని పెండింగ్లో ఉన్న రైతుబంధు కూడా రైతు ఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి

**అనంతగిరి మార్చి 21 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌పై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి పనుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతం నిధులు కేటాయించకపోవడం, పింఛన్ల పెంపు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం గ్రామీణ వ్యవసాయ కార్మికులను మోసం చేయడమేనన్నారు. పెండింగ్‌లో



ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, కొత్తగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని విమర్శించారు. 6 గ్యారంటీల అమలుకు నిధులు కేటాయిస్తారనే ఆశించినా నిరాశే మిగిలిందన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12,000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.6,000 కోట్లే కేటాయించడం సరిపోదన్నారు. కౌలు రైతులకు రూ.15,000, ప్రతి మహిళకు రూ.25,000 ఆర్థిక సహాయం, తులం బంగారం వంటి హామీలపై ఆర్థిక శాఖ మంత్రి ఎలాంటి ప్రస్తావన చేయలేదని అన్నారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం 15 లక్షల కొత్త కార్డులు ఇచ్చామని చెప్పినా, పాత కార్డుల్లో పేర్లు పెంచినప్పటికీ అదనపు నిధులు కేటాయించలేదని విమర్శించారు. భూ నిర్వాసితుల పునరావాస ప్యాకేజీపై కూడా స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా గ్రామీణ పేదలను విస్మరించినదేనని పేర్కొంటూ, వెంటనే రైతుబంధు విడుదల చేసి రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.

# బకాయిలు రాబట్టేందుకు మున్సిపల్ అధికారుల సన్నాహం

## ఎన్ఎస్పి క్వార్టర్స్ కు ఇంటి నెంబర్లు అలాట్మెంట్

మిర్యాలగూడ, మార్చి 21, ( ప్రజాజ్యోతి ): ఏళ్ల తరబడి పేరుకుపోయిన బకాయిలు రాబట్టేందుకు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు కాలనీలోని ఎన్ఎస్పి కార్యాలయాలు, క్వార్టర్లకు మునిసిపల్ సిబ్బంది ఇంటి నంబర్లు వేస్తున్నారు. సుమారు 1960లో నిర్మించిన ఎన్ఎస్పి క్వార్టర్లకు అప్పటి గ్రామపంచాయతీ గాని మునిసిపల్ అధికారులు డోర్ నంబర్లు ఇవ్వలేదు. ఎన్ఎస్పి క్యాంపులో సుమారు 400 (క్వార్టర్లు) భవనాలున్నాయి. వాటిలో కార్యాలయాలు, ఎ టైపు, బి



టైపు, సి టైపు, ఎఇ టైపు క్వార్టర్లున్నాయి. వాటన్నిటికీ టోకుగా ఆస్తి పన్ను మున్సిపాలిటీకి నిధులు ఉన్నప్పుడు నీటిపారుదలశాఖాధికారులు చెల్లించారు. కొన్నాళ్ళుగా కోట్ల రూపాయలు ఆస్తి పన్ను చెల్లించక పోవడంతో మునిసిపల్ అధికారులు ఎన్ఎస్పి అధికారులకు చెల్లించాలంటూ నోటిసులిచ్చారు. అయిన స్పందన కానరాక పోవడంతో నివాస క్వార్టర్ వారీగా డోర్ నంబర్లు మునిసిపల్ సిబ్బంది వేయడం ప్రారంభించారు. ఇక క్వార్టలకు ఆస్తిపన్ను వేసి వసూలు చేసేందుకు మునిసిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. డోర్ నెంబర్ వారీగా నివాసం ఉన్న వారు చెల్లిస్తారా లేక ఎన్ఎస్పి అధికారులు చెల్లిస్తారా స్పష్టం చేయలేదు. తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

# బీఆర్ఎస్ తోనే మైనారిటీల సంక్షేమం - నల్లమోతు సిద్దార్థ

**మిర్యాలగూడ, మార్చి 21,( ప్రజాజ్యోతి ):**

కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తోనే మైనారిటీల సంక్షేమం సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు , ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింసోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ



పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా, అవంతీపురంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సిద్దార్థ మాట్లాడారు. అవంతీపురం ఈద్గా అభివృద్ధి కోసం కేసీఆర్ సర్కార్ అవసరమైన నిధులను మంజూరు



చేసిందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ , సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని సిద్దార్థ ఆకాంక్షించారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ డిఫెండర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, కౌన్సిలర్ మొహమ్మద్ ఇలియాజ్, సాధినేని శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, ఫణి కుమార్, సలీం, గయాజ్,శ్రవణ్, జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ మహోత్సవం

## పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యం

## ఎస్ ఇ డిపిఈ చిట్యాల పాల్ రాజు

**నల్గొండ టౌన్ మార్చి 21 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో గల శనివారం పిస్తా హౌస్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్



(ఎస్ ఈ డిపిఈ) చిట్యాల రాజు పాల్ వారి సతీమణి రిబ్కా హెబ్స్ క వాలంటరీ రిటైర్మెంట్ కార్యక్రమాన్ని కుటుంబ మరియు బంధుమిత్రుల మధ్య ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదరికంలో పుట్టి, పేదరికం ఒడిలో చదివి కష్టపడి ఉన్నత లక్ష్యాన్ని సాధించి అనేక ఒడిదుడుకులలో విద్యుత్ రంగంలో ఉద్యోగాన్ని సాధించి 35 సంవత్సరాలు వృత్తిలో సేవలందించి వాలంటరీగా రిటైర్మెంట్ పొందుతున్నాను. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తానని, నా యొక్క రిటైర్మెంట్ అనంతరం పేద ప్రజలకు సేవలు అందించి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంగా వారికి అండగా ఉంటానని తెలిపారు. నేను ఎంతో కటిక పేద కుటుంబంలో పుట్టి ఈరోజు ఈ స్థాయి వరకు వచ్చానంటే అది కేవలం విద్య మాత్రమే విద్య ఉంటేనే విలువలు ఉంటాయి సమాజంలో గౌరవం దక్కుతాయని సూచించారు. నిర్లక్ష్యం వీడి మీ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థితిలో ఉండాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్ రాజ్ బావలు రిటైర్డ్ ఎంపీడీవో సుందర్ అబ్రహం, రిటైర్డ్ జేయల్ సుందర్, ఏ ఈ.
చిట్యాల రాజు, ఏం జి పి ఆర్ ఎఫ్ జి చిట్యాల విజయ్, లక్ష్మీ దీపక్ ఏ ఈ జిహెచ్ఎంసి హైదరాబాద్, నిశిత సుమాంజలి జూనియర్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులు మరియు బంధువులు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్త్ క్యాంప్





**నల్గొండ టౌన్ మార్చి 21 (ప్రజా జ్యోతి)**

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ఆర్కే ఎస్ ఫౌండేషన్ యాజ మాన్యం బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, 10 వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణమరాజు,పిల్లి శివకృష్ణ రాజ్ అన్నారు.యశోద హాస్పిటల్ మలకపేట, హైదరాబాద్, జిల్లా కేంద్రంలోని ప్రేరణ స్కూల్లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ప్రేరణ స్కూల్లో నిర్వహించిన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానికంగా 10 వ డివిజన్ కార్పొరేటర్ కావడంతో వివిధ డివిజన్లో నుంచి తరలివచ్చిన ప్రజలు ఈ శిబిరంలో సేవలు పొందారు. వివిధ చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి సేవలందించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోగుల తాకిడి నెలకొంది. దాదాపు 600 మందికి సేవ లందించిన వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రధానంగా టుడీకో, కళ్ళ పరీక్షలు, స్త్రీలకు వైద్యం,మధుమేహం, హెచ్బీ, ఈసీజీ,బీపీ, షుగర్,పరీక్షలతో పాటు రక్త పరిమాణ శాతం తెలిపే పరీక్ష లను చేశారు. ప్రేరణ స్కూల్లో నిర్వహిస్తున్న యశోద హాస్పిటల్ మలకపేట, హైదరాబాద్,పేదలకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ శిబిరంలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి ,సురేందర్ రెడ్డి ,బానోత్ రవి నాయక్, గంగరబోయిన వెంకన్న ,ఐతరాజు జానయ్య ,పుల్లెంల మహేష్,జ్యోతి ,కృష్ణ,అశోక్ రెడ్డి, నామ ప్రకాష్ ,వెంకటాచారి, బిజెపి ఇన్చార్జి కందుల శ్రీను, ఉమాదేవి టెక్నీషియన్, అశోక్ రెడ్డి సీనియర్ ఎగ్జిక్యూటివ్(పి ఆర్ ఓ)తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ ఎన్నికల్లో పోటీ చేయడంపై ప్రశ్న... కమల్ హాసన్

సినీ నటుడు విజయ్ పార్టీని స్థాపించడం, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంపై మీడియా అడిగిన ప్రశ్నకు ప్రముఖ నటుడు కమల్ హాసన్ స్పందించిన తీరుపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. తమిళనాడులో డీఎంకే పార్టీతో పొత్తు చర్చలు తదితర అంశాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఇదే సమయంలో మీడియా ప్రతినిధులు విజయ్ పార్టీ గురించి ప్రశ్నించారు.పెరంబూర్ నుంచి విజయ్ పోటీ చేసే అవకాశముందని, దీని గురించి మీరు ఏం చెబుతారని మీడియా ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు కమల్ హాసన్ నవ్వుతూ, “ఆ విషయాలు నాకెందుకు? నాకు చాలా పనులు ఉన్నాయి, వాటిపైనే దృష్టి పెట్టాలి” అని బదులిచ్చారు.ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# నల్గొండలో అత్యాధునిక సౌకర్యాలతో ‘సన్ రైజ్ కార్ సర్వీసెస్’ ప్రారంభం



**నల్గొండ మార్చి 21 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణ కేంద్రంలోని అద్దంకి బైపాస్ రోడ్డులో వాహనదారుల సౌకర్యార్థం ‘సన్ రైజ్ కార్ సర్వీసెస్’ అత్యాధునిక మల్టీ బ్రాండ్ కార్ వర్క్ షాప్ అందుబాటులోకి వచ్చింది. చర్లపల్లి హైవే రోడ్డులోని టయోటా షోరూమ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని నిర్వాహకులు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ నిర్వాహకులు కాదరి శ్రీనివాస్, పి. ప్రవీణ్ మరియు కె. గణేష్ సంయుక్తంగా మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్ల యజమానులకు నాణ్యమైన మరియు నమ్మకమైన సేవలను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుత ఆధునిక కాలంలో వస్తున్న అన్ని ప్రముఖ కంపెనీల కార్లకు ఇక్కడ నిపుణులైన మెకానిక్ల ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన సర్వీసింగ్ చేస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా జనరల్ సర్వీస్‌తో పాటు బాడీ షాప్ పనులు, ఏసీ మరియు ఎలక్ట్రికల్ రిపేర్లు, అత్యాధునిక వాటర్ వాష్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా, ప్రత్యేకంగా ఈవీ సర్వీసింగ్ విభాగం కూడా ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. ?కేవలం సర్వీసింగ్ మాత్రమే కాకుండా పాత కార్ల కొనుగోలు, అమ్మకాలు మరియు ఎక్స్ఛేంజ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని, కస్టమర్ల సౌకర్యం కోసం కార్ల ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ మరియు రెన్యూవల్స్ ప్రక్రియను కూడా ఇక్కడే పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశామని వారు వివరించారు.అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులతో తక్కువ సమయంలోనే మెరుగైన సేవలందిస్తామని, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కిట్స్ కళాశాలలో ముగిసిన బీజేపీ ప్రశిక్షణ తరగతులు

## కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన కల్నల్ సుంకరి శ్రీనివాస్

**కోదాడ టౌన్,మార్చి21 ( ప్రజాజ్యోతి ):**

కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా రెండు రోజుల పాటు ఉత్సాహభరితంగా సాగిన “పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్” శిక్షణ తరగతులు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు రోజు కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఆర్మీ సెల్ కన్వీనర్ కల్నల్ సుంకరి శ్రీనివాస్ ముఖ్య వక్తగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.?శిక్షణ తరగతుల్లో భాగంగా ముఖ్యంగా అనే కీలక అంశంపై కల్నల్ సుంకరి శ్రీనివాస్ సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బీజేపీ కార్యకర్త ఒక సైనికుడిలా క్రమశిక్షణతో పని చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రసంగంలోని ప్రధానాంశాలు:**

సామాజిక బాధ్యత పార్టీ కార్యకర్తలు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ గారు కలలు గన్న ‘ఏకాత్మ మానవతావాదం’ మరియు ‘అంత్యోదయ’ చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందడం సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.దేశ రక్షణలో సైనికులు ఎంతటి త్యాగాలు చేస్తారో, దేశాభివృద్ధిలో రాజకీయ కార్యకర్తలు కూడా అంతే నిబద్ధతతో వ్యవహరించాలని కోరారు.

**నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం**

మార్చి 20 మరియు 21 తేదీల్లో జరిగిన ఈ రెండు రోజుల శిక్షణలో కోదాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి వందలాది మంది కీలక కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ విధివిధానాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, మరియు రాబోయే ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై వివిధ సెషన్లలో చర్చించారు.?ఈ శిక్షణ తరగతులు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాను



రెపరెపలాడిస్తామని స్థానిక నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, వనం నాగేశ్వరావు, నియోజకవర్గ బీజేపీ నేతలు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ అనుబంధ విభాగాల బాధ్యులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు మరియు భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో శిక్షణ పూర్తి చేసుకున్న కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.

# నల్గొండలో మిన్నంటిన రంజాన్ సంబరాలు...

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్

**నల్గొండ మార్చి 21 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు, ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ‘ఈద్ ముబారక్’ చెప్పుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ..రంజాన్ పండుగ క్రమశిక్షణ, దాతృత్వం మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన సంస్కృతి అని పేర్కొన్నారు.ఈద్గా వద్ద జరిగిన సామూహిక ప్రార్థనల అనంతరం ముస్లిం పెద్దలను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. “పవిత్ర రంజాన్ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని, అల్లాహ్ దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను అనంతరం అందరికీ తీపి పదార్థాలను పంపిణీ చేశారు.



# గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధరలు..

ఇంటర్‌నెట్ డెస్క్:

అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా భారత దేశంలో బంగారం ధరలు రోజురోజుకు భారీగా తగ్గుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. నిన్న (మార్చ్ 20) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,910 రూపాయలు.. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,36,550 రూపాయలు ఉండింది. ఈ రోజు బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ బంగారంపై 2,940 రూపాయలు.. 22 క్యారెట్ బంగారంపై 2,750 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,45,970 రూపాయల దగ్గర.. 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,33,800 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

### వెండి ధరలు పతనం

బంగారం మాదిరిగానే వెండి ధరలు కూడా భారీగా పతనం అయ్యాయి. నిన్న కిలో వెండి 2,60,000 రూపాయల దగ్గర.. 100 గ్రాముల వెండి 26,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు కిలోపై 10 వేల రూపాయలు.. 100 గ్రాములపై వెయ్యి రూపాయలు తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి 2,50,000 రూపాయల దగ్గర, 100 గ్రాముల వెండి 25 వేల రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్ స్థావరంపైకి ఇరాన్ మిస్సైల్స్!

ఇంటర్నెట్ డెస్క్:

ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిస్సైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిస్సైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిస్సైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిస్సైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించలేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిస్సైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టార్గెట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

## ఆటో, స్కూటీ, రెండు సెల్‌ఫోన్లు, రూ.3 వేల నగదు స్వాధీనం

## నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నల్గొండ క్రైమ్ మార్చి 21 (ప్రజా జ్యోతి)






నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో దేవాలయ హుండీల దొంగతనం, అలాగే ఆటో, స్కూటీ, సెల్ ఫోన్లు అపహరించే వ్యక్తిని నల్లగొండ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుండి స్కూటీ, ఆటో, రెండు సెల్‌ఫోన్లు, దొంగతనాలకు ఉపయోగించే రాడ్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టూటౌన్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు ఆయన వెల్లడించారు. ఈ నెల 19న ఉగాది పండుగ రోజున రామగిరికి చెందిన మాతంగి సాయినాథ్ అయ్యప్ప గుడిలో హుండీ, తన స్కూటీ మరియు రెండు సెల్ ఫోన్లు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశాడు. అదే రోజు వైకుంఠనగర్‌లో ఒక ఆటో, ఆర్టీసీ కాలనీలోని శ్రీకృష్ణ ఆలయంలో హుండీ దొంగతనం జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో నల్లగొండ టూటౌన్ పోలీసులు సవాల్ గా తీసుకుని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. శనివారం ఉదయం సావర్కర్ నగర్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి ఆటోలో దేవుడి హుండీ తీసుకుని అనుమానస్పదంగా

వెళ్తుంటే పట్టుకోవడంతో పొంతన లేని లేని సమాధానాలు చెప్పాడు. వెంటనే అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నిందితుడిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బాలానగర్‌లోని చింతల్ ప్రాంత పరిధిలోని భగత్‌నగర్‌కు చెందిన పోలిశెట్టి కార్తీక్ కుమార స్వామి పాత నేరస్తుడిగా గుర్తించాం. విచారణ చేయగా తానే అపహరించినట్లు తెలిపాడు. ఇతడిపై నల్లగొండ వన్ టౌన్, టూ టౌన్, సంగారెడ్డి, జీడిమెట్ల, ఖమ్మం, మహబూబాబాద్, గుంటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో ఇండ్లు, దేవాలయాల్లో దొంగతనాలకు సంబంధించిన 10కి పైగా కేసులు నమోదైనట్లు వెల్లడించారు. మూడు సార్లు జైలుకి వెళ్లి ఏడాదిన్నర శిక్ష అనుభవించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సి ఐ ఎస్.రాఘవ రావు, టూ టౌన్ ఎస్సై వై.సైదులు, సిబ్బంది అహ్మద్ షరీఫ్, సాగర్ల శంకర్, బాలకోటి, సట్టు సతీశ్, ఫరూక్, సతీశ్, ప్రదీప్, హోంగార్డ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కోతకు గురైన రోడ్డు... రాకపోకలకు అంతరాయం

రాజాపేట: మార్చి 21(ప్రజా జ్యోతి )

రాజపేట, యాదగిరిగుట్ట ప్రధాన రోడ్డు మీద ఉన్న పొట్టిమర్రి వాగు లో నీరు వస్తుండడంతో రోడ్డు కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. పొట్టిమర్రి వాగు తాత్కాలిక రోడ్డు కోతకు గురై పైపుల మీద పోసిన మట్టి కొట్టుకుపోయి శనివారం తెగినది. రోడ్డు మూసి వేసినట్లు పోలీసులు సూచించారు. ఈ మార్గం పనులు పునరుద్ధరణ చేసే వరకు వాహనదారులు ఈ మార్గంలో రావద్దని గమనించాలని ఎస్సై లింగారెడ్డి కోరారు. మల్లన్న సాగర్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించడానికి నీటిని ఇటీవల విడుదల చేశారు. అయితే పొట్టిమర్రి వాగు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఇటీవలనే మొదలుపెట్టడం ప్రస్తుతం నీరు రావడంతో వేసిన పైపుల మీద నుంచి నీరు ప్రవహించడంతో వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. వాహనదారులు రఘునాథపురం మీదుగా, లేదా బేగంపేట మీదుగా రాజపేటకు చేరుకోవాలని పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి దారి మళ్లిస్తున్నారు. ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.



